నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

బుధవారం | సెప్టెంబర్ 04, 2024 | www.navatelangana.com

పులి పోనికుంటకు పడిన రంధ్రం

• కుంట నుండి కారుతున్న నీరు



నవతెలంగాణ- హన్వాడ

నీరు వృధా పోకుండా మరమ్మతులు చేయాలని గ్రామస్తులు తెలిపారు. మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ పులిపోను పల్లి గ్రామం మధ్యలో ఉన్న పులిపోని కుంటకు చిన్న రంధ్రం పడి కట్ట నుండి నీరు కారుతుంది. ఈ కుంట నిండితే పదిహేను ఎకరాల వరకు నీరు పారుతుంది. భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల లో నీరు సమృద్ధిగా ఉంటుంది. రంధ్రం ద్వారా నీరు పోవడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కట్ట రంధ్రం ఎక్కువై నీరు వెళితే ఇబ్బందులు కలుగుతాయని రైతులు తెలిపారు. వెంటనే నీటి పారుదల శాఖ అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి నీరు వృధా పోకుండా మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏసీపీ కి చిక్కిన డీఎస్టిఓ




నవతెలంగాణ- మహబూబ్ నగర్

లైసెన్స్ కోసం ఒక వ్యాపారి నుంచి 10 వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ స్టేట్ ట్యాక్స్ అధికారి దీని వెంకటేశ్వర్ రెడ్డి ని ఏసీపీ డిఎస్పి కృష్ణ గౌడ్ రెడ్‌అండ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మర్లు ప్రాంతానికి చెందిన సీడ్స్,స్కాప్స్ బిజి కోసంనెస్ వీడిఎస్ ట్రేడర్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ స్టేట్ టాక్స్ అధికారి 50,000 లంచం డిమాండ్ చేశారని తెలిపారు. దీంతో ఆ వ్యాపారి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.మంగళవారం జిల్లా వాణిజ్య పనుల శాఖ కార్యాలయంలో వ్యాపారి నుంచి 10 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండగా పట్టుకున్నారు. దీంతో ఏసీబీ అధికారులు అతని కుటుంబ సభ్యులు బంధువుల ఇంట్లో సోదాలు నిర్వహించారు. గద్వాల జిల్లా కేంద్రం కావడంతో అక్కడ కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు.ప్రజలు ఎవ్వరూ ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు సూచించారు.

మునిగిన పాలమూరు రంగారెడ్డి మోటార్లు

• సొరంగం లోకి దూసుకొచ్చిన చెరువు నీళ్ళు
• సొరంగం లో 24 కిమీ నిండిన నీల్లు
• ముంపుకు గురైన కేఎల్ఐ నుంచి నేర్వని పాఠాలు
• పైన చెరువు నీరు వస్తుందని తెలిసి తీసుకొని జాగ్రత్త
• ఏడొ ప్యాకేజీ పనులు ఆలస్యం అయ్యే అవకాశం ?
• పాలమూరు రంగారెడ్డికి అడుగడుగునా ఆటంకాలే
• అధికారుల ముందు చూపు లేకపోవడం వల్లే ప్రమాదం







నవ తెలంగాణ- మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏడొ ప్యాకేజీ పనులు నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం దగ్గర నడుస్తున్నాయి.ఇక్కడి నుంచి సొరంగంను వెంకటాద్రి రాయ రిజర్వాయర్ దాకా తీసుకెళ్లాల్సింది. ఏడవ ప్యాకేజీ పనులు రూ. 2001 కోట్లతో మొదలుపెట్టారు. సొరంగం పనులు పూర్తి అయ్యాయి.లైనింగ్ పనులు చేయాల్సింది. గత నెల 31న కురిసిన భారీ వర్షాలకు పక్కనే ఉన్న నాగనూలు చెరువు నిండింది. నాగనూలు చెరువు పై భాగాన ఉన్న మరో 30 చెరువులు నిండి నాగనూలు చెరువులోకి వచ్చాయి.. చెరువుకు సొరంగంకు మధ్య కట్ట వేయకపోవడం వల్ల వరద సొరంగం లోకి మళ్లింది. వరద ఉధతికి భూమి వికోశీకరణ జరిగి పెద్ద లోయ లాగా మారింది. వరద వల్ల సొరంగం లో 24 కిలోమీటర్ల మేర నీరు నిలిచిపోయింది. వెంకటాద్రి రాయ రిజర్వాయర్ దగ్గర ఉన్న మూడు మోటర్లు నీటిలో మునిగిపోయారు. నీటిని తోడి యధాతథ స్థితి తేవడానికి రెండు నెలలక పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఎల్లూరు దగ్గర అప్రోచ్ కెనాల్ నుంచి వచ్చిన నీటిలో మోటార్లు మునిగిన ఘటన నుండి అధికారులు గుణపాఠం తీసుకోలేదన్న విషయం ఇక్కడ తేటతెల్లం అవుతుంది.

సొరంగం లోకి నీళ్లు రావడం:లైనింగ్ వేయని దగ్గర సొరంగం కూలిపోయే అవకాశాలున్నాయి. అదే జరిగితే కూలిన మన్ను తీయడానికి మరో ఆరు నెలల సమయం పడుతుంది.దీనివల్ల కాలయాపనతోపాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారికంగా నవంబర్ లో మోటార్లు ప్రారంభించాల్సి ఉంది. ఈ ఘటన జరగడంతో మరో మూడు నెలలు ఆలస్యం కావడమే గాక కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. హెచ్ సి ఎల్ మేఘ కంపెనీల తప్పిదమే కాక ఇంజనీర్లు సైతం నిర్లక్ష్యం వహించారని విమర్శలు వస్తున్నాయి. 2009 తర్వాత అతిపెద్ద వర్షము ఇప్పుడే వచ్చింది. 14 సెంటీమీటర్ల వర్షపాతం కురవడం వల్ల అత్యధికంగా వరదలు వచ్చాయి. వరదల నుండి నష్టం జరగకుండా కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ విపత్తు జరిగింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్‌లో 12 ప్యాకేజీలు మహబూబ్‌నగర్లో ఆరు ప్యాకేజీల పనులు నడుస్తున్నాయి. రూ.3,5000 కోట్లతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టును భూత్పూర్ మండలం కరివేన దగ్గర 2015 జూన్ 11న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పనులకు శంకుస్థాపన చేశారు. ఐదు లిఫ్టులు ఆరు జలాశలను నిర్మించి మహబూబ్‌నగర్ రంగారెడ్డి నాగర్ కర్నూల్ వికారాబాద్ నల్గొండ జిల్లాలకు 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంజనగిరి 7.95 వీరాంజనేయ 5.91 వెంకటాద్రి 14.47 కురుమూర్తి 16.9 ఉద్దండాపూర్ 15.61 లక్ష్మీదేవిపల్లి2.5 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్లను నిర్మిస్తున్నారు.మొదటి దశలో జలాశయాలు పంపు హౌస్ లు పైపులైన్లు కాల్వలు సొరంగాలు రెండో దశలో రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు మొదటి నుండి నత్త నడకను తలపిస్తున్నారు. 2015 లో మొదలుపెట్టిన ఈ పనులు 10 సంవత్సరాలు కావస్తున్న 70 శాతానికి మించలేదు. దీనికి తోడు నిర్లక్ష్యం కారణంగా నేడు టన్నెల్ లోకి నీళ్లు వచ్చి మోటార్లు మునిగిపోవడంతో ప్రాజెక్టు పనుల వేగంలో నీలి నీడలు కమ్ముకున్నాయి.

> ప్రాజెక్టుల నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం కాంట్రాక్టర్లు అధికారులను వీడటం లేదు. కొల్లాపూర్ తాలూకా ఏల్లూరు దగ్గర కల్వకుర్తి లిఫ్ట్ లోకి అప్రోచ్ కెనాల్ వరద వచ్చి మోటార్లు మునిగిపోయిన ఘటన నుంచి తేరుకోకముందే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన సొరంగం లోకి వరద నీరు వచ్చి విద్యుత్ మోటర్లు మునిగిపోయాయి. సొరంగం ఎగువ బాగానే ఉన్న చెరువుల నుండి నీరు వచ్చి జరిగిన ఈ ఘటనలో 24 కిలోమీటర్లు నిర్మించిన సొరంగం నిండిపోయింది.సొరంగం నిర్మించిన కంపెనీ మేఘ' హెచ్‌ఈసి కన్ స్ట్రక్షన్ వారి నిర్లక్ష్యం పనులలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.అధికారికంగా పరిశీలించాల్సిన ఇంజనీర్లుసైతం అలసత్వం ఊహించారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అధికారుల ముందు చూపు లేకపోవడం వల్లే ప్రమాదం.

అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే చెరువు నీరు సొరంగంలోకి నీరు వచ్చింది. ముఖ్యంగా సొరంగం పై భాగాన అనేకమైన చెరువులున్నాయి. వారం రోజులుగా వాతావరణంలో మార్పులు వచ్చి అధిక వర్షాలు వస్తాయి. తెలిసిన అధికారులు కాంట్రాక్టర్లు నీటి ప్రవాహాన్ని కట్టడి చేయలేకపోయారు. దీంతో పనులలో కాలయాపనతో పాటు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి నాగర్‌కూర్నూల్

ఇంత వరద వస్తుందని పసిగట్టలేకపోయాం

ఇంత వరద వస్తుందని పసిగట్టలేకపోయాం. 2009లో వచ్చిన వరదలకు మించి ఈసారి వచ్చాయి. 15 సెంటీమీటర్ల వర్షం రావడంతో చెరువుల నీరు సొరంగంలోకి వెళ్లాయి. ఇందులో నెలలోపు నీటిని తొలగించి పనులు వేగం చేస్తాం. ఇప్పటికే వరద రాకుండా మట్టిని వేస్తున్నాం. వరద కట్టడి తర్వాత సొరంగం నీళ్లను మోటార్ల ద్వారా బయటకు పంపిస్తాం. మాకు ప్రాజెక్టును కాంట్రాక్టర్లు అప్పగించలేదు. దీంతో ప్రభుత్వానికి పెద్దగా ఖర్చు అయ్యేది ఏమీలేదు. డీజిల్ ఖర్చు మాత్రమే అవుతుంది.

పార్థసారధి రెడ్డి సిఈ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు

రైతు వేదికను ఉపయోగంలోకి తీసుకురావాలి :ఎమ్మెల్యే



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఓబులాయపల్లి రైతువేదికను ఉపయోగంలోకి తీసుకురావాలి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో కలిసి రైతు వేదిక చుట్టూ ఉన్న పరిసరాలను కలివిడిగా తిరిగి పరిశీలించారు. రైతు వేదిక ను శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాసేపు రైతుల తో ముచ్చటించారు. రైతు రుణమాఫీ గురించి అడిగి తెలుసుకున్నారు. మళ్లీ రుణాలు ఎవరైనా తీసుకున్నారా అని ప్రశ్నించారు. కాలం మంచిగా అవుతుంది కదా ఏమి పంటలు వేశారని ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించి అడిగారు.అనంతరం సర్వే నెంబర్ 112 లో రెవెన్యూ అధికారులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేయబోయే సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సుందర్ రాజ్, వినోద్ కుమార్, మల్లు నర్సింహ్మారెడ్డి, సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, మల్లు అనిల్ కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గుండాల దాడి బాధాకరం : మాజీజడ్పీటీసీ



నవతెలంగాణ-గండీడ్

ఖమ్మంలో కాంగ్రెస్ గుండాలు మాజీ మంత్రుల కాన్వాయ్ పై దాడిబాధాకరమని మాజీజడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.గత మూడు రోజు లుగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు వాగు వచ్చి ఖమ్మం పట్టణాన్ని అతలాకుతలం చేసిందన్నారు. వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బీఆర్ఎస్ మాజీ మంత్రులపై దాడిని ఖండిస్తున్నామన్నారు.

భూ తగాదాలతో వరి పంటపై మరోసారి కక్ష సాధింపు



నవ తెలంగాణ గండీడ్/మహమ్మదాబాద్

మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో భూ తగాదాలతో వరి పంటపై గడ్డి మందు కొట్టి కక్ష సాధింపు సాధించిన వ్యక్తిపై చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని బాధిత రైతు నాగరాజు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. రెండు వర్గాల మధ్య కొంత కాలంగా భూతగాదాలు కొన సాగుతున్నాయి. కక్ష కట్టి వరి పంటను నాశనం చేయడానికి ప్రయత్నం చేస్తూ ఏదోరకంగా ఇబ్బంది పెడుతున్న వారిపై ఉన్నతాధికారులు స్పందించి తన పొలంలోకి చొరబడి పంటను నాశనం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరాడు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

• పాఠశాలలో ఆవరణలో నీరు నిలవకుండా చూడాలి
• ఏఎమ్ఓ దూకుడు శ్రీనివాస్



నవతెలంగాణ- మిడ్జిల్

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యను చెప్పాలని మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏఎమ్ఓ దూకుడు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల బోయిన్పల్లి గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాల పిఎస్ పాఠశాలను ఆకస్మికతనికి నిర్వహించారు. మిడ్జిల్ కస్తూర్బా పాఠశాలలో భారీ వర్షాలకు వరదనీరు పాఠశాల ఆవరణలోకి రావడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బా పాఠశాలలో సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కూల్చేస్తారని తెలిపారు.పాఠశాలలో ఎక్కడ కూడా మురుగునీరు ఉండకుండా చూసుకునే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని తెలిపారు. పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రతంగా ఉంచుకోవాలని నీరు నిలిస్తే దోమలు ఈగలు ఎక్కువ విద్యార్థులు అంటురోగల బారిన పడే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మరుగుదొడ్లను వంటశాలలను పాఠశాల రికార్డులను హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రత్యేక అధికారి కవిత ఆయా పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిఆర్పి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ జల కాలుష్యాన్ని అధికారుల పరిశీలన





నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కే పరిధిలోని పెద్దాయపల్లి శివారులోని సర్ఫ్ ఎక్సెల్ కంపెనీ నుండి వెలువడిన జల కాలుష్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారులు సర్ఫ్ ఎక్సెల్ పరిశ్రమ నుంచి జల కాలుష్యాన్ని దుండిపి వాగులో సోమవారం. మంగళవారం నిల్వచేసిన జల కాలుష్యాన్ని పైపుల ద్వారా దుందుభివాగులు వదిలి వేయడంతో ఎందుకు వాగులో వదిలివేవారు. జల కాలుష్యం నురుగు తో కనిపించడంతో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు రెవెన్యూ అధికారులు పరిశీలించడంతో వాస్తవమేనని పరిశ్రమ హెచ్ఆర్ఓ సురేష్ ఒప్పుకోవటం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. ఎస్సై తిరుపాల్ జి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోదరుడు దుశ్యాంత్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఓబీసీ చైర్మన్ తిరుపతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుశంకర్ నాయక్,వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, దత్తాత్రేయ రఫిక్, మల్లారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పరిశ్రమ మొత్తం జల కాలుష్యమే. మీ ఇల్లు అయితే ఇలానే ఉంచుకుంటారని నల్ల మీద ప్రశ్నలు వెదజల్లారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల సూచనల మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తిరుపాలజీ తెలిపారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మహబూబ్ నగర్ జిల్లా లో ఎన్నడూ లేనివిధంగా 12.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీనితో అంతకుముందు వాతావరణ శాఖ ఇచ్చిన హెచ్చరిక మేరకు జిల్లాలోని ప్రతి శాఖ అధికారులను మరియు ప్రజాప్రతినిధులను సమాయత్తం చేశామన్నారు.. అందుకే 1వ తేదీన ఉదయం మే 4 గంటలకు పుర చైర్మన్ ఆనంద్ గౌడ్ ,అన్ని శాఖల అధికారులకు, కౌన్సిలర్ లకు ప్రతి వార్డు లో పర్యటించి ప్రజలకు మనోధైర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వారు కూడా ప్రజలకు ఉదయం నుంచే అందుబాటులో సాయంత్రం దాకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తీర్చేందుకు తమ శక్తి కొలది సహాయం చేశారని, భారీగా జరగాల్సిన నష్టాన్ని తగ్గించేందుకు అన్ని శాఖల అధికారులు చేసిన కృషి అభినందనీయం అని ఆయన అన్నారు. గతంలో నమోదైన వర్షపాతం 9 సెంటీమీటర్ల మాత్రమే నమోదైనట్లు అధికారుల ద్వారా తెలిసింది అని, ఆ రిపోర్టులు కూడా తెప్పించుకోవడం జరిగిందని, కానీ గతంలో భారీగా నష్టం జరిందన్నారు. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే తాగునీటి కోసం 1600 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపైన చర్యలు తీసుకొనే పూర్తి స్వేచ్ఛ, అధికారం రెవెన్యూ అధికారులకు ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూముల విషయంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండరాదని ఆయన తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన మోటార్లను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ పరిశీలన



నవ తెలంగాణ

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఒక్క రోజు కురిసిన వర్షంతో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల వట్టెం పంప్ హౌస్ నీట మునిగిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి మంగళవారం పరిశీలించారు.నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం కుమ్మర గ్రామ శివారులో ఉన్న వట్టెం పంప్ హౌస్ ప్రాంతాన్ని చిన్నారెడ్డి పరిశీలించి ఇంజనీర్లకు దిశా నిర్దేశం చేశాడు.మూడు రోజుల క్రితం ఒక్క రోజులో 14 సెంటి మీటర్ల వర్షం కురవడంతో వట్టెం పంప్ హౌస్ లో నీరు చేరి 5 పంప్ లు నీట మునిగిపోయాయి. నాగర్ కర్నూలు శివారులోని నాగనోల్ చెరువులోకి దాదాపు 50 చెరువుల నీళ్ళు అలుగు పారడంతో ఆ నీరు అంతా వట్టెం పంప్ హౌస్ లోకి చేరి భారీ పంప్ లను ముంచెత్తాయి.ఈ విషయం తెలుసుకున్న చిన్నారెడ్డి హుటా హుటిన వట్టెం పంప్ హౌస్ ప్రాంతానికి చేరుకుని ఇంజనీర్లు ఎస్. ఈ. సత్యనారాయణ రెడ్డి, ఈఈ పార్థ సారథి, డీఈలు సత్యనారాయణ గౌడ్, బాగయ్య లతో సమావేశమై పరిస్థితిని సమీక్షించిన అనంతరం సంఘటన స్థలాన్ని చిన్నారెడ్డి సందర్శించారు.ఈ ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మాణ సంస్థ ఇంకా ప్రభుత్వానికి అప్పగించనందున పంప్ హౌస్ లోని నీటిని ఎత్తి పోసి పంప్ లను పూర్వ స్థితికి తీసుకొచ్చే బాధ్యత నిర్మాణ సంస్థదే అని, ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడదని చిన్నారెడ్డి తెలిపారు.ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నారెడ్డి ఇంజనీర్లకు సూచించారు.వట్టెం పంప్ హౌస్ వద్ద ఉన్న ఒక్కో పంప్ 2,400 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసే సామర్థ్యం ఉన్న 10 పంప్ లు ఈ ప్రాంతంలో బిగిస్తున్నారు. వట్టెం రిజర్వాయర్ 16 టీ ఎం సీ కృపాసిటీ సామర్థ్యంతో ఉంది.

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు :కలెక్టర్



మహబూబ్ నగర్ : గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల నిర్వహణకు ఆయా శాఖల తరఫున పూర్తి సహకారం అందించడం జరుగుతుందని, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.ప్రత్యేకించి పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు గతంలో మాదిరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు ఉత్సవాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. మట్టి గణపతులను ఎక్కువ శాతం ఉపయోగించే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో గణేష్ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.వినాయకులను నిమజ్జనం చేసే చోట గజ ఈతగాలతో పాటు, క్రేన్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ ఏలాంటి సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. మండపాల ఏర్పాటుకు నూటికి నూరు శాతం ఆన్లైన్ అనుమతి తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అడిషనల్ ఎస్పీ రాములు, డిఆర్ఓ రవి కుమార్, ఆర్డీఓ నవీన్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు యాదగిరిరెడ్డి ,బురుజు రాజేందర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, నల్లవెల్లి కురుమూర్తి ,వీర బ్రహ్మాచారి, వనగంటి శంకర్, వసంత వెంకటేష్, రామ చంద్రయ్య, సాయి బాబా, ఈద్గా కమిటీ అధ్యక్షులు తకి హుస్సేన్, రఫీక్ అహ్మద్,మహమ్మద్ సాదిక్ హుస్సేన్ ,మీర్జాబేగ్, హఫీస్ఇద్రిస్, అధికారులుపాల్గొన్నారు.

దామాయపల్లి అభంగపట్నం రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

దామాయపల్లి అభంగపట్నం రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం)జిల్లా కమిటీ బృందం దామాయపల్లి గ్రామాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభంగపట్నం గ్రామాల్లో కొండోని చెరువు, గౌరోని కుంట చెరువు కింద మేకలోని కుంట చెక్ డాం గండిపడి వరదనీళ్ల మొత్తము పంట పొలాల పై వచ్చిం దన్నారు. వరదపు నీరు బురద మేట పెట్టి 10 ఎకరాల వరకు రైతుల పొలాల మట్టి బురద చేరి వరి చేన్లు పది మంది రైతులు నష్టపోయారు.నష్టపోయిన రైతులు వరద జయమ్మ రెండు ఎకరాలు పూర్తిగా మట్టి బురద పెట్టి లక్ష వరకు నష్ట పోయారు. నక్కలాలయ్య, సిర్రరేకమయ్య ,కోటం రాములు , కోట హనుమన్న, కోటము యాదయ్య , కొండారెడ్డి తదితరుల వరి భూములన్ని పొలాలన్నీకో తకు,వరద బురద మట్టిచేరి సర్వంనాశనం అయ్యాయని తెలిపారు.ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.కొండోని చెరువును, గౌరోని కింద చెక్ డ్యాములను మేకలకుంట తదితర చెక్ డాంలను యుద్ధ ప్రాతిపదిక మీద పునరుద్ధరించాలన్నారు. దాని కింద నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాతి పదికన సాయం అందించి ఆదుకోవాలని, కొరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,వరద గాలెన్న, బోయిని వెంకటయ్య బృందం పరిశీలించారు. రైతులు ,వరద వెంకటేష్ ,బోయ పుల్లయ్య ,బోయ ఆంజనేయులు ,ఈడిగ శివకుమార్ ,గూర కొండ కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

శాశ్వతంగా పరిష్కారం చూయించాలి : కాలనీవాసులు



నవ తెలంగాణ- మిడ్జిల్

చెరువుల అలుగు ద్వారా వస్తున్న నీటిని సరైన కాలువల మార్గం ద్వారా మళ్లించి నీరు నిల్వ ఉండకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కారం చూయిం చాలని కాలనీవాసులు మంగళవారం తహసీల్దార్ రాజు నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు.మిడ్జిల్ గ్రామంలోని వెల్జాల్ వెళ్లే రహదారిని అనుసరించి ఉన్న విజయ టౌన్షిప్ కాలనీలో గల ఇల్లు వర్షపాతానికి గురై వరద నీరు ఇంట్లోకి రావడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.విషయమై జలదిగ్బంధంలో ఉన్న ప్రాంతాన్ని పైనుంచి చెరువుల అలుగు ద్వారా వస్తున్న నీటిని సరైన కాల్వల మార్గం ద్వారా మళ్లించి నీరు నిల్వ ఉండకుండా సమస్య ను శాశ్వతంగా పరిష్కారం చూయించాలని కాలనీవాసులు మంగళవారం తహసీల్దార్ రాజు నాయక్ వినపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ ,తిరుపతి, కాలనీవాసులు విజయ నాయక్, సుదర్శన్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించండి..



నవతెలంగాణ -జడ్చర్ల

జిల్లా వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, డెంగ్యూ.మలేరియా. టైఫాయిడ్ రోగాల నుండి ప్రజలను కాపాడాలి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ అన్నారు. గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక రోగాల బారిన పడి ఇబ్బందులకు గురవుతున్నారని అటువంటి వారికి మెరుగైన వైద్యం అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని (తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం) ఆధ్వర్యంలో జడ్చర్ల తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి కి మరియు %భాంజ% వైద్య అధికారి మనీప్రియ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్,నర్సులు, స్లీపర్ పోస్టులను భర్తీ చేయాలనీ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, పరీక్షలు చేయాలనీ జిల్లావ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలనీ. గ్రామాలలో పర్యటిస్తూ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాట్లాడారు. అలాగే అకాల వర్షాలకు గ్రామాలలో ఎంతో మంది రైతుల పంటలు నీట మునిగిపోయాయి వారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించాలి మరియు భారీగా కురిసిన వర్షాలకు గ్రామాలలో కూలిపోయిన ఇళ్లకు వారు ఆవాసాన్ని ఏర్పాటు చేసి వారికి ఇల్లు కట్టించాలి అని డిమాండ్ చేశారు. యొక్క కార్యక్రమంలో (వ్యవసాయ కార్మిక సంఘం) మండల ఉపాధ్యక్షులు ఈర్లపల్లి యాదయ్య, నర్సింలు, హవాజ్ జిల్లా నాయకులు%వీం% మున్నా, మల్లేష్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంటనష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ ఎండీ.జబ్బార్



నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో గత ఐదు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ ఎండీ.జబ్బార్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో జిల్లాల్లో దాదాపు 800 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం నివేదిక ఇవ్వాలన్నారు. పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ఇందిరా ఆవాస్ యోజన కింద కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వాలని, తక్షణ సహాయం కింద ఒక లక్ష రూపాయలు మంజూరు చేయాలన్నారు. వాగుల్లో కొట్టుకు పోయిన పాన్‌గల్ మండలం చిక్కడపల్లి గ్రామానికి చెందిన మహిళ కుటుంబానికి రూ.20 లక్షలు చెల్లించాలని, వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, పంట కాలువలను వెంటనే మరమ్మతు చేయాలన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని లోయర్ జూరాల, జూరాల ప్రాజెక్టు నందు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) సూపరింటెండెంట్ రామసుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం వరకు జూరాల ప్రాజెక్టులో ఐదు యూనిట్ల ద్వారా 130.116 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయినట్లు తెలిపారు. వరద ఉధృతితో గత కొన్ని రోజులుగా నిలిపి వేసిన లోయర్ జూరాల ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. లోయర్ జూరాల మూడు యూనిట్లలో 99.710 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వర్షం నీరు నిలువ ఉండొద్దు

- దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు
- వారంలో రెండు రోజులు డ్రై డే కార్యక్రమం
- పారిశుధ్యం, ఫీవర్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల ఇంటి మిద్దెలు, పాత టైర్లు, కుండలు ఇతర వాటిల్లో నీరు నిలువ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆయన వనపర్తి మండలంలోని అచ్యుతాపుర్, పెద్దమందడి, అనకాయపల్లి తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన డ్రై డే కార్యక్రమ నిర్వహణతో పాటు డెంగ్యూ పాజిటివ్ నమోదైన ఇంటిని సందర్శించారు. అంకాయపల్లి తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పెద్దమందడి కస్తూర్బా బాలికల విద్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించారు. పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఓపీ రిజిస్టర్, ఈడీడీ, స్టాక్, రక్త నమూనాల పరీక్షల రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇటీవల వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమంది, ఎంత మందికి రక్త నమూనాలు సేకరించారు వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని అడిగి తెలుసుకున్నారు. రక్త నమూనాలు సేకరించి ఎలిజా పరీక్షకు పంపించాలని సూచించారు. జ్వరం వచ్చిన ప్రాంతం లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసర ప్రాంతంలో నీరు నిలువ ఉండకుండా చేయటంతో పాటు ఫీవర్ సర్వే పకడ్బందీగా చేపట్టి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, పాము, కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని,



పెద్దమందడిలో పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వైద్య సిబ్బందిని ఆదేశించారు.

పెద్దమందడి కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సరకుల నాణ్యత ధృవీకరించి రిజిస్టరులో సంతకాలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

అచ్యుతాపుర్, చిన్నమందడి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ వ్యవసాయ అధికారులు వ్యవసాయ రుణం మాఫీ కానీ అర్హులైన రైతుల నుంచి అఫిడవిట్ ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతుల వివరాలు తీసుకొని తప్పులు లేకుండ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో ఎక్కడెక్కడ ఏయే పంట నష్టం జరిగింది అనే పూర్తి వివరాలు సేకరించి నివేదికను త్వరగా ఇవ్వాలని వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్‌ను ఆదేశించారు. వరి, జొన్న, పత్తి పంటలు నీట మునగటం, జొన్న చేను పడిపోవడం జరిగిందని, వ్యవసాయ విస్తీర్ణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి పంటనష్టం వివరాలు సేకరించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ పద్మావతి, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ నాయక్, జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, జి.సి.డి. జీసీడీఓ శుభలక్ష్మి, వనపర్తి తహసీల్దార్ చాంద్ పాషా, పెద్దమందడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ శ్రీనివాస్‌గౌడ్, శివశంకర్, ఎంపీడీఓలు, తదితరులు ఉన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

దెబ్బతిన్న పంటల నివేధిక సిద్ధం చేయండి

- వ్యవసాయాధికారులను ఆదేశించిన మంత్రి జూపల్లి
- తెగిన భీమా, కేఎల్ఐ కాలువలు, చెరువుల పరిశీలన



జమ్మాపూర్‌లో తెగిన భీమా కాలువను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

నవతెలంగాణ-పాన్‌గల్

ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి నివేధిక సిద్ధం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని జమ్మాపూర్, దావజీపల్లి, బుసిరెడ్డిపల్లితోపాటు వివిధ గ్రామాల్లో పర్యటించి వర్షాలకు తెగిన భీమా, కేఎల్ఐ కాలువలు, చెరువులు, కూలిన ఇండ్లను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెగిపోయిన కాలువలు, చెరువుల మరమ్మతు వెంటనే చేపడ్తుందన్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే పనిచేస్తుందని, రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రైతులు, రైతుకూలీలను ఆదుకోవాలి

- వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల



భారీ వర్షాలకు నష్టపోయిన రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయన్నారు. అలాగే రోజువారి కూలిపై ఆధారపడే రైతుకూలీలు పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.5వేల నగదు, రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్ట అంచనా వేయాలన్నారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. భీమా, జూరాల కాలువలను మరమ్మతుల చేపట్టాలని, తెగిన రోడ్లను ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్దించాలన్నారు.

ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



డిప్యూటీ డీఎంహెచ్ఓకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

ప్రతిగ్రామం, పట్టణాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ సాయినాథ్‌రెడ్డికి వినతి పత్రమిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో ప్రతి కుటుంబంలో ఇద్దరి నుంచి ముగ్గురు సీజనల్ వ్యాధుల బారిన పడి అల్లాడుతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామీణ, పట్టణాల్లో డెంగ్యూ, మలేరియా, తదితర విషజ్వరాలు విజృంభించే అవకాశ ఉన్నందున అధికారులు ముందస్తుగా ప్రతి గ్రామ మరియు పట్టణాల్లో తాత్కాలిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.సజిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.దేవన్న, జిల్లా నాయకుడు ఈ.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి యాదవ్

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం పట్టణంలోని 9వవార్డులో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని కాలువలను శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటువ్యాధులు రాకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, ఆర్పీలు, వైద్య సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని సూగురు, తిప్పాయపల్లె గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు నరసింహనాయుడు, వీరస్వామి నాయుడు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ లక్ష్మణ్, మండగిరి రాముడు, మన్యం, మేకల ఉషన్, నరసింహ, తొట్టి రాజు, కురుమూర్తి, శ్రీనివాసులు, ఎల్లస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడంలో విఫలం

- ముందు చూపు లేక భారీ నష్టం
- పంట నష్టంపై బులెటిన్ విడుదల చేసి రైతులను ఆదుకోవాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, పకృతి విపత్తులపై ముందుచూపు లేకపోవడం వల్లే భారీ నష్టం జరిగిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు జాగ్రత్త లేకపోవడం వల్ల వరదల నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. వరద బాధితులకు కనీసం ప్రభుత్వం ఉందన్న ధైర్యం కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం ఉండి కూడా వరద బాధితులను కాపాడలేని స్థితిలో ఉందని దాని కారణంగా తొమ్మిది మంది మృత్యువాత పడ్డారన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌తో ఘటన స్థలానికి సమయానికి చేరి ఉంటే వారు బతికే అవకాశం ఉండేదన్నారు. వారి మృతికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ధ్వజమెత్తారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకృతి విపత్తులతో మృతి చెందిన కుటుంబానికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు బాధిత కుటుంబాలకు రూ.5లక్షలు ప్రకటించడమేంటని ప్రశ్నించారు. బేషరతుగా మృత్తి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదలతో ఎంత మేర పంట నష్టం జరిగిందో అంచనా వేసి బులెటిన్ విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు గట్టు యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బోలె మోని లక్ష్మయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, తిరుమల్, బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జ్ నంది మల్ల అశోక్, మండల అధ్యక్షుడు కే.మాణిక్యం, బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

గోపాల సముద్రంలో పూజలు

వనపర్తి రూరల్ : పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గోపాల సముద్రాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం సందర్శించి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెరువుకట్టపై ఉన్న కట మైసమ్మ, వేణుగోపాలస్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు ఆయన వెంట జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుయాదవ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ దయాకర్, మాజీ ఎంపిటిసి గణేష్, వెంకటయ్య ,తదితరులు ఉన్నారు.

బాధితకుటుంబానికి పరామర్శ

విమోచన హాస్పిటల్ డాక్టర్ రాఘవులు భార్య మార్తమ్మ ఇటీవల మృతి చెందగా మంగళవారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యాకర్తలు ఉన్నారు.

ఓటర్ మార్జింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



మర్జింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగ్వార్

నవతెలంగాణ-పాన్‌గల్

స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు మర్జింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ మర్జింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా అసెంబ్లీ ఎలక్టరల్ రోల్ నుండి మర్జింగ్ చేసి గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఎలక్టరల్ రోల్ తయారు చేయాలని, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జాబితా ఉండాలని అందుకుగాను మర్జింగ్ ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ నెల 6వ తేదీన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఎలక్టరల్ జాబితా ప్రదర్శించాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, స్టాక్‌ను పరిశీలించారు. ఆయన వెంట డీఆర్డీఏ పీడీ ఏ.ఉమాదేవి. ఎంపీడీవో కోటేశ్వర రావు, ఎంపీవో, సీడీపీఓ తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

- మండల వైద్యాధికారి రాజశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజశేఖర్

నవతెలంగాణ-వీపనగండ్ల

ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి జ్వర సర్వేను నిర్వహించి రక్త నమూనాలు సేకరించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హేమవర్ధన్, కరుణశ్రీ, దయామణి, భాగ్యశ్రీ, శ్వేత, హెచ్ఈ కేశవులు కేశవులు, హెల్త్ సూపర్‌వైజర్ జాంగీర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయండి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మర్రికుంట వద్ద నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన వనపర్తి జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ పర్యటించి వైద్య కళాశాల పక్కనే 602 పడకల ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు భవన నిర్మాణం జరిగే చోట స్థలం చదును చేసి శిలాఫల్కం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ ఆర్ బి కళాశాల భవన గుత్తెదారులకు సూచించారు. అంతకు ముందు వైద్య కళాశాల పనుల పురోగతి పై సమీక్షించారు. వైద్య కళాశాల నిర్మాణానికి నిధుల కొరత లేదని ఇటీవల పెండింగ్ బిల్లు మొత్తం చెల్లించడం జరిగినందున త్వరగా పూర్తి చేయాలని గుత్తెదారులను ఆదేశించారు. భవనం పూర్తి చేసినందుకు కాల గడువు విధించుకొని రోజుకు ఎంత పని చేయాలి ఎంత చేశారు. అనేది నివేదిక రూపొందించి కలెక్టర్ తనకు పంపాలని ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ తరగతి గదుల తోపాటు బాలుర. బాలికల వసతి గృహాలు డిసెంబర్ వరకు పూర్తి చేసి ఇవ్వాలని అందుకు లేబర్ సంఖ్యను మరింత పెంచాల్సి ఉంటుందని అన్నారు. అదే విధంగా ప్రహరి గోడ మొత్తం పూర్తి చేసి గేట్లు అమర్చాలని ఆదేశించారు. రోడ్లు బానుల శాఖ ఇంజనీర్లు. పర్యవేక్షణ చేస్తూ పనిలో వేగంతో పాటు నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. ఆయన వెంట కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా రోడ్ల భవనాల శాఖ డిఈ. సీతారామ స్వామి, జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి తహసిల్దార్ సయ్యద్ సయ్యద్ చాంద్ పాష, ఏ.ఈ గుత్తెదారులు. తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

రోడ్ల కిరువైపులా కంప చెట్ల తొలగింపు

నవతెలంగాణ- వీపనగండ్ల



మండల పరిధిలోని కొర్లకుంట క్రాస్ రోడ్ నుంచి బొల్లారం గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు, ముళ్ల పొదలను మంగళవారం వ్యవ సాయ కార్మిక సంఘం, రైతు సంఘం, డీవైఎఫ్ఐ నాయకులు జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల నాయకుడు బాలగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇటీవల బొల్లారం, కొర్లకుంట మీదుగా వనపర్తికి ఆర్టీసీ బస్సు నడపాలని కొర్ల కుంట క్రాస్ రోడ్ వద్ద ఆందోళన చేపట్టడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించారన్నారు. కాగా ఆరూట్లో కంప చెట్లు, ముళ్ల పొదలు రోడ్డుకు ఇరువైపులా అల్లుకోవడంతో బస్సు రాక పోకలకు అంత రాయం ఏర్పడడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని డ్రైవర్లు ప్రజాసంఘాల నాయకుల దృష్టికి తెచ్చారన్నారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు, ముళ్ల పొదలను తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నాగరాజు, పరమేష్ ,సురేష్, రైతు సంఘం నాయకులు తుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాముడు పాల్గొన్నారు.

సహాయ చర్యల్లో స్థానిక నాయకులు

నవతెలంగాణ- మదనాపురం



మదనాపురం రైల్వే గేటు నెల్విడి మారేడ్ పల్లి వాగు మధ్యలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిపై వాహనాలు వెళ్లకుండా ప్రజలకు మార్కెట్ డైరెక్టర్ తూము విజయ్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అవగాహన కల్పించారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.మూడు రోజుల పాటు వాగును దాటకుండా అవస్థలు పడుతున్న ప్రజలు వాగును దాటకుండా సహాయ చర్యలు చేపట్టారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన మేరకు ప్రజలకు అవగాహన కలిస్తున్నట్లు సూచించారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ నాయుడు,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని మం డల విద్యాధికారి జయరాములు అన్నారు. మంగళవారం పురపాలక పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామాజికవేత్త కౌన్సిలర్ అక్కమ్మ ఆధ్వర్యంలో ప్లేట్లు గ్లాసుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలంపేతం చేసే క్రమంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. పేద విద్యార్థు ల విద్యాభివృద్ధి కోసం అక్కమ్మ సాయం చేయడం అభినందనీయమన్నారు. సామాజిక వేత్త అక్కమ్మ మాట్లాడుతూ చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలన్నారు. ఉన్నంతలో ఒకరికి సహాయం చేయాలన్న ఆలోచనతో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, ఉపాధ్యాయులు అమెను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సామాజికవేత్త గోవర్ధన్ రెడ్డి, గ్రామస్తులు నేశ రాములు, వెంకటేష్, పర్వతాలు, రాములు, యుగంధర్ రెడ్డి, సాయి గౌడు, బుల్లెట్ రాములు, శేఖర్ గౌడ్, పాఠశాల చైర్మన్ లక్ష్మి అంగన్‌వాడీ టీచర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పుట్‌బాల్ క్రీడాకారులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం ఇండియా వర్సెస్ మార్షల్ మధ్య జరుగుతున్న ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫైయింగ్ మ్యాచ్‌ను చూ సేందుకు వనపర్తి పుట్‌బాల్ క్రీడాకారులు తరలి వెళ్లారు. వీరికి ఎమ్మెల్యే మెఘా రెడ్డి తన సొంత ఖర్చులతో వాహనాలను ఏర్పాటు చేశాడు. దీంతో జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ- పెబ్బేరు

బైకు ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన పెబ్బేరు పురపాలక కేంద్రం సుభాష్ చౌరస్తాలో మంగళవార చోటు చేసుకున్నది. స్థానిక వివరాల మేరకు మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పెద్ద కురుమన్న ఎక్సెల్ వాహనంపై చౌరస్తాలో వెళ్తుండగా గద్వాల్ వైపు వెళుతున్న గుర్తుతెలియని పల్సర్ బైక్ ఢీకొట్టింది. దీంతో కురుమన్న కాలుకు తీవ్రంగా గాయాలయ్యాయి. బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

బుధవారం | సెప్టెంబర్ 04, 2024 | www.navatelangana.com

లక్ష్యసాధన ధ్యేయంగా అభ్యసన సాగించాలి

- జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ



బిజినేపల్లి : విద్యార్థులు లక్ష్యసాధనే ధ్యేయంగా విద్యనభ్యసిస్తేనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని జూనియర్ కళాశాలల జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. మండలంలోని పాలెంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేను మంగళవారం బాలాజీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యం నిర్దేశించుకొని చదువుకుంటేనే జీవితంలో అనుకున్నది సాధిస్తామన్నారు. చదువుతో పాటు సామాజిక సంబంధాలు సామాజిక విలువలు, పరస్పర సహకారం, రాజ్యాంగం, న్యాయచట్టాలపై ఇతర అంశాలపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. అనంతరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సహకాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సివిల్స్ కోచింగ్ ఉపన్యాసకులు అమర్, నారాయణ, చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్, అధ్యాపకులు వి.మధన్మోహన్ రెడ్డి, పద్మజ, రేవతి, ఎండీ గౌస్, బండి నరసింహ, వెంకటయ్య, రాములు, వినోద్, రామకృష్ణ, గోపి, నాన్ టీచింగ్ నిజాముద్దీన్, జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

జిల్లాలో వరద నష్టాన్ని అంచనా వేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు

భారీ వర్షాలకు జిల్లాలో వరద నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక ఎప్పటికప్పుడు అందచేయుటకు వాస్తవిక నివేదికలను సమర్పించాలని, సంబంధిత శాఖ అధికారులుకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణ నష్టం, పంట నష్టం వివరాలను శాఖల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని ఎకరాల పంట నష్టం వాటిల్లిందని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎంతమందిని రెస్క్యూ చేసి కాపాడిన పూర్తి వివరాలతో పాటు, పశువులు, పాఠశాలలు ఆస్పత్రుల డ్యామేజీ వివరాలను సైతం అందజేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంపుల వివరాలను సైతం వెల్లడించాలన్నారు. ముఖ్యంగా ఆర్అండ్‌బీ రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లు నష్టంతోపాటు కల్వర్ట్‌లు, బ్రిడ్జిల నష్టాన్ని కూడా వెల్లడించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వలన వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వివరించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించారు. జిల్లా వ్యాప్తంగా గత ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 2 వరకు జిల్లాలో 20.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్అండ్‌బీ రోడ్లు ఎంత మేరకు దెబ్బతిన్నాయో నివేదికలు అందజేయాలన్నారు. ఏమైనా చెరువులు, కెనాల్, బ్రిడ్జిలు దెబ్బతిన్న వివరాలను ఇరిగేషన్ శాఖ సమర్పించాలన్నారు. జిల్లాలో ఏమైనా ప్రభుత్వ పాఠశాలలు ఏమైనా దెబ్బతిన్నాయో విద్యాశాఖ నుంచి వివరాలను సేకరించాలన్నారు. జిల్లాలో తహసిల్దార్లు, ఎంపీడీవోలతో మాట్లాడి జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఇండ్లు కూలినవి సమగ్ర వివరాలు తెలిజేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడితే విద్యుత్ పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ద్వారా సురక్షితమైన తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ సెక్రటరీలు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని సంబంధిత డీపీఓను ఆదేశించారు. వ్యాధులు ప్రబలే అవకాశముంది. కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, కలెక్టరేట్ ఏవో సమగ్ర సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులున్నారు.

ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్, చింతలపల్లి మహాసభల సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, కుంటలు తెగిపోయి కొన్ని వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఆ రైతులను గుర్తించి ప్రతి ఎకరాకి రూ.20వేల చొప్పున నష్టపరిహార ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుపేదల ఇండ్లు కూలిపోయాయన్నారు. వారికి కూడా ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టి పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడికక్కడ వాగులు, వంకలు, వంతెనలు, రోడ్లు తెగిపోయి ప్రజా రవాణకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, వాటిని వెంటనే పునరుద్ధరించి ప్రజా రవాణా వ్యవస్థ సాఫీగా జరిగేలాగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.శివవర్మ, కోడేరు మండల కార్యదర్శి పి.నరసింహ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి ఎం.దశరథం, కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి.సలీం, మండల నాయకులు తారాసింగ్, బత్తిని రాజు, రామకృష్ణ, సులేమాన్, వెంకటస్వామి, సాయి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎస్టీ ప్రభుత్వ హాస్టల్లో వరద నీరు చేరి అక్కడున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గ కార్యదర్శి ఎండి.ఫయాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సీపీఐ పట్టణ కార్యదర్శి ఎండి.యూసుఫ్, మండల నాయకులు జంగం శివుడు, పట్టణ నాయకులు ఎండి.ఖాజా మొయినుద్దీన్, షఫీలతో కలిసి హాస్టల్‌ని సందర్శించారు. కార్యక్రమంలో ఎస్టీ హాస్టల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : ప్రభుత్వం ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన పత్తి, వరి రైతులను వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని తెలకపల్లి, కారువంగా గ్రామాలలో ఇటీవల భారీ వర్షాలతో నీట మునిగిన వరి, పత్తి ఇతర పంటలు వేసుకొని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) బృందం ఆధ్వర్యంలో పత్తి, వరి చేలను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గోపాసు లక్ష్మణ్, విజయ గౌడు, రైతులు చింత వెంకటయ్య, గోరేటి చంద్రయ్య, రామలక్ష్మయ్య, ఆంజనేయులు, నాగయ్య కృష్ణయ్యఉన్నారు.

బిజినేపల్లి : ఎడతెరిపిలేని వానలకు కూలిన ఇండ్ల బాధితులందరికీ పక్కా ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో 4 రోజులుగా కురిసిన కూలిపోయిన ఇండ్ల బాధితుల అందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పక్కా ఇండ్లను మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాశిరెడ్డి, చంద్రారెడ్డి, ఐల రవీందర్ రెడ్డి, లక్ష్మయ్య, నాగిరెడ్డి, దామోదర్ ఉన్నారు.

తాడూరు : వరదల వల్ల రైతుల పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారని, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రం పెట్రోల్ బంకు వెనకాల వరదల వల్ల నీట మునిగిన వరి పంటలను, అంతారం, యాదిరెడ్డిపల్లి బ్రిడ్జి దగ్గర పూర్తిగా నీట మునిగిన వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మణ్, ఊసన్న, రైతులు పెద్దరత్నం వెంకటయ్య, తిరుపతయ్య, భూషయ్య, బాలపీరు, గోపయ్య, జమదగ్ని, పరశురాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో వాగులు, పంట పొలాలు తీవ్రస్థాయిలో నాశనమయ్యాయి. ఇందులో భాగంగా పెంట్లవెల్లి నుండి మంచాలకట్టకు వెళ్లేటటువంటి రహదారిలో ఉన్నటువంటి వాగు గత రెండు రోజుల నుంచి నీటి ప్రవాహంలో మునిగిపోవడంతో మంగళవారం ప్రవాహం కొంత తగ్గటంతో స్థానిక ఎస్సై రామన్ గౌడ్ బ్రిడ్జి దగ్గరికి చేరుకొని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి యొక్క పరిస్థితిని,బ్రిడ్జ్ దగ్గరికి కొట్టుకు వచ్చిన ముళ్ళకంపను జేసీబీ సహాయంతో దగ్గరుండి ముళ్ళకపను తొలగించారు.

తిమ్మాజిపేట : మండలంలో 9 ఇండ్లు కూలిపోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సోమవారం పరిశీలించి కూలిపోయిన ఇండ్ల నివేదికలను పంపాలని అధికారులను ఆదేశించారు. దీంతో మంగళవారం రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలసి మండల కేంద్రంలో కుమ్మరి పార్వతమ్మ ఇల్లు కోల్పోవడంతో కూలిన ఇల్లును మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, మండల అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి, నాయకులు ముబారక్, దేవస్వామి, ఖాజమైనదిన్, పరిశీలించారు. పార్వతమ్మ నివాసం ఉండే ఇల్లు పూర్తిగా కూలిపోయినందున ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలో కూలిన మరో రెండు ఇండ్లను అధికారులు నాయకులు పరిశీలించారు.













ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సీఐటీయూ







నవతెలంగాణ-వంగూరు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవ అందిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శృతికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు. కనీస వేతనాలకు నోచుకోక ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లకు కనీస వేతన రూ.26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని 45, 46వ ఇండియన్ లేబర్ కమిషన్ సిఫారసులను అమలు చేసి కార్మికులుగా గుర్తించాలని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సూర్యకళ, కార్యదర్శి సుమతమ్మ, ఉపాధ్యక్షురాలు చంద్రకళ, ఉమాదేవి, అలివేల, ధనమ్మ, స్వాతి, లక్ష్మమ్మ, జ్యోతి ఆశ వర్కర్లున్నారు.

పెంట్లవెల్లి : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి పెంట్లవెల్లి ప్రభుత్వ ఆస్పత్రి ముందు ధర్న నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీహెచ్‌సీ డాక్టర్ రోహిత్ ఆశ నోడల్ అధికారి వెంకటమ్మకు అందించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, వెంకటమ్మ, సునీత, మల్లికాంత, గీత, జ్యోతి, పార్వతమ్మ పుష్పలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఆశా వర్కర్ల సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల ఆశా వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయకుమార్ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు రాణి, ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, ఆశ వర్కర్స్ రేణుక, సైదమ్మ సరిత, అరుణ, రేవతి, భాగ్యమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్ మహిళల రక్షణ కోసమే : అడిషనల్ ఎస్పీ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలో మహిళలు, యువతులు, బాలికలు పోకిరీ, ఆకతాయిలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ తెలిపారు. జిల్లాలో షీ టీమ్స్ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, సమాజంలో వారు ధైర్యంగా జీవించేందుకు భరోసాను కల్పిస్తున్నామన్నారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించిన, వేధింపులకు గురిచేసిన నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. గట్టి నిఘా ఏర్పాటు షీ టీమ్ బృందాలు మహిళల భద్రత కోసం జిల్లావ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేశాయని, కాలేజీలు, బస్టాండ్ ప్రాంతం, మార్కెట్ ఏరియా, షాపింగ్ మాల్స్ లాంటి రద్దీ ప్రదేశాల్లో షీ టీమ్స్ సభ్యులు సాధారణ జనంలాగా తిరుగుతూ, ఎవరైనా అమ్మాయిలతో అల్లరిచేస్తూ పట్టుబడితే అక్కడే ఉక్కుపాదం మోపుతామన్నారు. మొదటిసారి పట్టుబడిన వారిని తల్లిదండ్రుల సమ క్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తామని, ప్రవర్తన మార్చుకోకపోతే కటకటాల్లోకి పంపుతామన్నారు. వేధింపులకు గురైన మహిళలు, బాలికలు షీ టీం వాట్సాప్ నెంబర్ 8712657676కి ఫిర్యాదు చేయాలన్నారు. తమ కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ మాదిరిగానే షీ టీం ఫోన్ నెంబర్‌ను గుర్తించుకోవాలన్నారు.

కళాశాల, పాఠశాలలలో విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, మహిళలు పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు గురైనా, మాయమాటలతో బాలికలను లైంగికంగా వేధింపులకు గురిచేసిన వెంటనే షీ టీం పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. మహిళలు, యువతులు సామాజిక మాధ్యమా లైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ ఉపయోగించడంలో జాగ్రత్తలు వహించాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే ముందు భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నేరుగా సంప్రదించలేనివారు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు.ఆగస్టు నెలలో షీ టీమ్స్‌కు 16 కంప్లైంట్స్ రాగా వాటిలో, 2 ఎఫ్ఐఆర్, 5 పెట్టి కేసులు, 9 కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి పేదలకు వరం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాలు పేదలకు వరమని, పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో చేసిన 250 వరకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందన్నారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం ప్రజలకు త్వరగా చెక్కులను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీవో మాధవి, వివిధ మండలాల తహసీల్దారులు, రెవెన్యూ అధికారులు, మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఉపయోగపడుతున్నాయని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ మండల యువ నాయకులు దండు నరసింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన కె.కృష్ణ, పి.దానమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్న విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు తెలియపరచగా వారు వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి ఇద్దరికీ కలిపి రూ.72వేల చెక్కులను మంజూరు చేయించారు. ఆ చెక్కులను కృష్ణకు రూ.60వేల చెక్కును, పి.ధానమ్మకు రూ.12వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ వార్డు మెంబర్ గడ్డిగోపుల ఎల్లయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, బెట్టరీ నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తగిలి బాలస్వామి, చంద్రబోస్ రెడ్డి, కొత్త లింగారెడ్డి, కావలి సాయిలు, కూర బాలస్వామి, బోయ బాలనారాయణ, నాయకులు బ్యాగరి మల్లేష్ ఉన్నారు.



నేడు మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ముగింపు సమావేశాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలోని సుఖ జీవనండి ఫంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్సీ డాక్టర్ కూచకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూచకుల్ల రాజేశ్ రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఫోటోగ్రాఫర్స్ సంఘం నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్లు విధిగా హాజరుకావాలని కోరారు.

అనుమతులు లేని పాఠశాల పేరును తొలగించాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-వెల్దండ

మండలం పరిధిలోని కొట్ర గేటు సమీపంలోనీ అనుమతులు లేకుండా ఐకాన్ పబ్లిక్ స్కూల్ అంటూ ప్రచారం చేస్తున్న పేరును తొలగించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ మండలంలోని కొట్ర గేటు వద్ద గల స్కూల్‌కు శాస్త్ర స్కూల్ పేరు మీద అనుమతి ఉందని, స్కూల్ యాజమాన్యం ఐకాన్ పబ్లిక్ స్కూల్ అని బోర్డు పెట్టుకుని పేరెంట్స్‌ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. స్కూలు బస్సుపై సైట్ శాస్త్ర స్కూల్ అని ఉందని, అనుమతి ఉన్న శాస్త్ర స్కూల్ బోర్డు కాకుండా ఐకాన్ పబ్లిక్ స్కూల్ అని రాసుకోవడం ఏంటని ప్రశ్నించారు. అలాగే స్కూల్‌లో ఫిజ్ చార్ట్ లేకుండా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పాఠశాలపై ఎంఈఓకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రస్తుతం ఉన్న ఎంఈఓ ఇప్పటికైనా స్పందించి స్కూల్‌పైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినోద్, మహేందర్, అర్జున్, నితిన్, కార్తీక్, సాయి పాల్గొన్నారు.

పెద్దచెరువుకట్ట, కూలిన మట్టి ఇండ్ల పరిశీలన

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలోని పెద్ద చెరువు యొక్క కట్ట డ్యామేజీని, వరద ఉధృతికి రెండు వైపుల అలుగు తెగిపోయింది.అలాగే గ్రామంలోని కూలిన మట్టి ఇండ్లను మంగళవారం తహసీల్దార్ ఎండి.యూసుఫ్ అలీ, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చెరువు మరమ్మత్తుకు, మినీ ట్యాంక్ బ్యాండ్ తయారు చేయుటకు ప్రదిపాదనలు పంపాలని తహసీల్దార్‌ను కోరారు. అలాగే గ్రామంలో వర్షానికి పడిపోయిన ఇండ్లను పరిశీలించారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వపరంగా వచ్చే నష్టపరిహారాన్ని, సహాయ సహకారాలను అందజేస్తామని బాధితులకు వారు భరోసానిచారు. ఈ కార్యక్రమంలో వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డీ.రవికుమార్ కల్వకోల్లు గ్రామం ఎంపీటీసీ వెంకటస్వామి, చంద్రబండ తాండ మాజీ సర్పంచ్ రామ్‌లాల్, వెన్నచర్ల గ్రామం మాజీ ఉపసర్పంచ్ బీరం భాస్కర్ రెడ్డి, నక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, రాసాల సురేష్ గౌడ్, కొల్లే ఈశ్వర్, ఎం.ఇమామ్ గౌడ్, మారోజు నరేంద్ర చారి, ఎం.శంకర్, వంగూరి రామకృష్ణ, అర్జున్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సీహెచ్ఓ సుధాకర్

నవతెలంగాణ-వంగూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్ఓ సుధాకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తండా ప్రాంతంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. తండాలో సర్వే నిర్వహించి డెంగ్యూ పాజిటివ్ ఉన్న వారి ఇంటి దగ్గరికి వెళ్లి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పెట్టుకొని బాధ్యతయుతంగా నిల్వ ఉన్న నీటిని పారదో లాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతంలో పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, తాగి పడవేసిన కొబ్బరి బొండాలలో నిల్వ ఉన్న నీటిలో దోమ పెరిగి అవకాశాలు న్నాయి. కావున వాటిని ఇంటి ఆవరణంలో లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రాములు, పద్మ, ఏఎన్ఎం చంద్రకళ, భాగ్య లక్ష్మి, అనసూయ, చిలకమ్మా తదితరులు ఉన్నారు.

పంట రుణమాఫీపై విచారణ



నవతెలంగాణ-బల్మూరు

పంట రుణమాఫీ-2024 రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణ (ఫ్యామిలీ గ్రూపింగ్) మంగళవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిలో నిర్వహించారు. మండలంలో ఇంకా 475 మంది రైతులు ఫ్యామిలీ గ్రూపింగ్ చేయించుకోలేదని వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. పెండింగ్ లిస్టులో ఉన్న రైతులకు సంబంధించి కొండారెడ్డిపల్లి రైతు వేదిక భవనంలో సర్వే నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, పట్టా పాస్ బుక్కులు, బ్యాంక్ అకౌంట్లు, ధృవీకరణ పత్రాలు పరిశీలించామన్నారు. ఈ పత్రాలను టీమ్ ముందు నింపి సంతకం చేయించామని, అధికారితో పాటు ఫోటో దిగి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశామని తెలిపారు. రెవెన్యూ స్టాంపులతో యజమానులు హాజరయ్యారని, ఇదేవిధంగా బుధవారం కూడా గోదల్ రైతు వేదిక వద్దకు రైతులు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

పాడి రైతుల బిల్లులు చెల్లించాలి : రైతులు

- పాల డబ్బాలతో నిరసన



నవతెలంగాణ-ఉప్పునుంతల

పాడి రైతుల పాల బిల్లులను తక్షణమే ప్రభుత్వం ఇప్పించాలి రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో రెండు నెలలుగా పాడి రైతులకు ప్రభుత్వ విజయ డైరీలో రెండు నెలల పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి ఇప్పటివరకు లక్షలలో రైతులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, కొరటికల్ గ్రామ పాడి రైతుల ఆధ్వర్యంలో పాల బూతు ముందు నిరసన తెలిపారు. గ్రామంలో 40 కుటుంబాలు పాడి రైతులుగా జీవనోపాధి కొనసాగిస్తున్నామని పాల బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను తక్షణమే ఇప్పించాలని పాడి రైతులకు ప్రోత్సాహం ఎక్కడ ఉందని ప్రశ్నిస్తూ పాడి పశువులకు దాన, పశుగ్రాసం లేక నాన్న అవస్థలు ఎదుర్కొంటున్నామని, బిల్లులో రాక కుటుంబ భారంగా మారిందన్నారు. తక్షణమే పాల బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పాడి రైతులు ప్రకాష్, అంజనేయలు, శ్రీశేలం, సేద్దలు, మల్లేష్, పరుశరాములున్నారు.

సమస్యలు తలెత్తకుండా చూస్తా..

- దేవాలయ ఈవో సత్యచంద్రారెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవాలయ ఈవో సత్యచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో దేవాలయానికి ఇరువైపులా మొక్కలు నాటారు. నూతనంగా నిర్మించిన నల్లాలు, సీసీ రోడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగునీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం, ప్రకృతి ఆహ్లాదం కొరకు చెట్లు నాటడం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మారుతీ రావు, వరలక్ష్మి, పూజారులు దత్తాత్రేయ శర్మ, శ్రీనివాస్ శర్మ, ప్రవీణ్, మహేష్, సిబ్బంది శ్రీశైలం, రవి, సంపూర్ణ, వసంత, లక్ష్మమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని జంతువు దాడిలో.. ఆవు దూడల మృతి



నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండలంలోని చేగుంట గ్రామంలో గుర్తు తెలియని జంతువు దాడి చేయడంతో రెండు ఆవు దూడలు మృతి చెందాయి. ఉపేందర్ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ పొలంలో కొట్టంలో ఆవు దూడలను కట్టి ఇంటికి రావడం జరిగిందని, పొద్దున్నే వెళ్లి చూడగా శరీరమంతా కొరికి తినడంతో రెండు ఆవు దూడలు చనిపోవడం జరిగిందని గ్రామస్తుల సమాచారం మేరకు మంగళవారం సంఘటన స్థలానికి పశువైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కుమార్ రెడ్డి, అటవీశాఖ అధికారులు ఎనిమల్ టాకర్ ఎల్లయ్య, హనుమంతు, ఏఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు. గత కొన్నాలుగా గుర్తు తెలియని జంతువులు పెరుగుతున్నాయని గతంలోనూ పశువులపై దాడి చేసి కరచి తినడం వంటి సంఘటనలు జరిగాయని రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారని, రక్షణ కవచాలు ఏర్పాటు చేసి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ కిల్లె మల్లయ్య, రైతులు చెన్నయ్య, భీమిరెడ్డిలు, అధికారులను కోరారు.





పంటపొలాల పరిశీలన

నవతెలంగాణ - నారాయణపేట

భారీ వర్షాలతో రైతన్న కుదేలు అవుతున్నాడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్, బాల్‌రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నారాయణపేట మండలంలోని బొమ్మన్‌పాడు గ్రామ శివారులో నష్ట పోయిన పంటలను పరిశీలించి ఈ సందర్భంగా రైతులతో చర్చి ంచారు. ఎంతవరకు నష్టం వాటిలిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్‌కు వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. నూటికి 60 శాతం వరకు రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల పాలిట అధిక వర్షం, వరద ముంపులతో పంటలు నష్టపోయి మూలిగే నక్కపై కొబ్బరి బొండం పడ్డట్టుగా అన్నదాత కుదేలయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు రోజులపాటు కురిసిన భారీ వర్షాలతో రైతులకు అపారమైన నష్టం జరిగిందన్నారు. బొమ్మల పాడు గ్రామానికి చెందిన రైతులు ఒగ్గు బాలప్ప, నారంద్, నర్సిములు, పొలాలలో పర్యటించి పరిశీలించారు. ఒక ఎకరాకు రూ. 25 వేల నుంచి 30 వేల పెట్టి బడి పెట్టిన రైతు తన కళ్ల ముందే పంటకొట్టుకోని పోతుంటే ఏమి చేయలేని దుస్థితి నెలకొందని అన్నారు. రెండు రోజులపాటు జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) బృందం పంటపొలాలు పరిశీలించడం జరిగిందని వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్‌కు వివరించారు. అధికారులు పరిశీలించి పంట నష్టపోయిన రైతులందరికి నష్ట పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బొమ్మన్‌పాడ్ బాల్‌రామ్ ,కేకాశప్ప, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయొద్దు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - నర్వ

రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నర్వ మండలంలోని పలు గ్రామాల చెరువులు ముత్తడి పోస్తుం డడంతో మంగళవారం నర్వ మండల కేంద్రంలోని పెద్ద చెరువును ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, నర్వ గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కలిసి సందర్శించారు. చెరువులోని నీటిని పరిశీలించి కొబ్బరి కాయకొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాల్లోని చెరువులకు నీరు చేరి మత్తడి పోస్తున్నాయని, ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రైతులకు నీటిని అవసరం మేరా పొదుపుగా వాడుకొని వృథా చేయకుండా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంబడి మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డీ. కృష్ణారెడ్డి, శరణప్ప, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, మాదిరెడ్డిరవీందర్ రెడ్డి, పీ. హనుమంత్ రెడ్డి, సంజీవరెడ్డి, పెద్దింటి ఆంజనేయులు, పీ. శేఖర్ రెడ్డి, అయ్యన్న, మల్లేష్, నరసింహ, నజీర్ తదితరులు ఉన్నారు.

మహిళల రక్షణకు షీ టీమ్

- షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్లో షీ టీం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, సమీనా మాట్లాడుతూ మహిళలు రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100 కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు,ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రోగులకు అవసరమైన ..
మందులు అందుబాటులో ఉంచాలి : డీవైఎఫ్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పీహెచ్సీ ఆస్పత్రులలో రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని డీవైఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్లను నియమిం చాలని నారాయణపేట జిల్లా డీ ఎం హెచ్ ఓ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ రాఘ వేందర్ రెడ్డికి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యా ధుల ప్రభావం ఎక్కువ ఉన్నందువలన ప్రతి ఆసుపత్రిలో ప్రజలకు వైద్యు లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మలేరియా, డెంగ్యూ తీవ్ర స్థాయిలో ఉండడంతో ప్రజలు బలవుతు న్నార న్నారు. జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించి గ్రామ గ్రామాన మెడికల్ క్యాం పులు నిర్వహించలని, విద్య సంస్థలు వసతి గృహాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ఇప్పటికే చాలామంది విద్యార్థులు జ్వరం తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. సీజనల్ వ్యాధులను తరిమి కొట్టాలనీ, ప్రవేట్ ఆసుపత్రిలో ఫీజుల పట్టికలు లేవని, ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మొహ్మద్ అలీ, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సదనందమ్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మౌలాలీ, అంజి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి..
మంత్రి పదవి రావాలని పాదయాత్ర



నవతెలంగాణ - నర్వ

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావాలని కోరుతూ అమరచింత మండలం చంద్రనాయక్ తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు నాయక్, మరో అభిమాని సూర్య నాయక్‌లు వనపర్తి జిల్లా నుంచి పాదయాత్ర చేపట్టాడు. మంగళవారం గ్రామంలోని దేవాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు నర్వ మండల కేంద్రంలోని బయటి ఆంజనేయస్వామి గుడి వద్ద పాద యాత్ర చేస్తున్న వారిని చూసి నర్వ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయ్యప్పరెడ్డి వారిని కలిసి ఆంజనేయస్వామి గుడిలో పూజలు నిర్వహించి పండ్లను అందజేశారు. పాదయాత్రకు మద్దతు తెలిపారు.

కోస్గి మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధిపై సమీక్ష

- రూ.416.54 కోట్లతో తయారు చేసిన డీపీఆర్ పరిశీలన
- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - కోస్గి

కోస్గి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో సమీక్ష నిర్వహించారు. 2055 సంవత్సరం వరకు కోస్గి మున్సిపాలిటీలో అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి హైదరాబాద్ కు చెందిన ఓ కన్సల్టెన్సీ రూ.416.54 కోట్ల వ్యయంతో రూపొందించిన (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ నిర్వాకుడు పట్టణ అభివృద్ధి కోసం తయారు చేసిన 9 సెక్టార్లు, 21 ప్రాజెక్టుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. రూ.55.21 కోట్లతో వాటర్ సప్లై సిస్టం, రూ. 181.19 కోట్లతో అండర్ గ్రౌండ్ సేవారేజ్ సిస్టం, రూ.71.04 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ సిస్టం, రూ. 53.20 కోట్లతో కోస్గి పట్టణంలోని రోడ్లు జంక్షన్లు, స్వాగత బోర్డుల నిర్మాణం, రూ. 7.92 కోట్లతో వాటర్ బాటిల్స్ బ్యూటీఫికేషన్(మినీ ట్యాంక్ బండ్ ల నిర్మాణం), రూ.12.77 కోట్లతో పార్కులు, క్రీడా ప్రాంగణం, మినీ స్టేడియం ఏర్పాటు, రూ. 10.13 కోట్లతో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, రూ. 20 కోట్లతో నాలుగు అంతస్తులతో కోస్గి మున్సిపాలిటీ కార్యాలయ నిర్మాణం, పి హెచ్ సి, స్కిల్ డెవల ప్మెంట్ భవన నిర్మాణం, రూ. 2.06 కోట్లతో వైకుంఠ ధామాల ఏర్పాటు, రూ. 3 కోట్లతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బస్ బే నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్ ను వీక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. కన్సల్టెన్సీ రూపొందించిన డీపీఆర్ ప్రకారమే కాకుండా స్థానికంగా ఇంకా అవసరమైన అభివృద్ధి పనులు చేయాల్సి ఉంటే ప్రతిపాదించాలని మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ల కు సూచించారు. కౌన్సిలర్లు అదనంగా ఒక పార్కును, పట్టణ సమీ పంలోని మరో చెరువు సుందరీకరణ, ప్రస్తుతమున్న జంక్షన్ ల స్థానంలోనే అదనంగా కొంత స్థలాన్ని ఎక్కువ తీసుకొని జంక్షన్ లను విస్తరించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. పార్క్, చెరువు సుందరీ కరణకు సంబంధించి అదనంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కన్సల్టెన్సీ నిర్వాహ కులను ఆదేశించిన కలెక్టర్ జంక్షన్ల సుందరీ కరణ కోసం అదనంగా స్థలం తీసుకోవాలంటే స్థల సేకరణ అవసరమవుతుందని, ఈ విషయంలో సీఎం స్థాయిలోనే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పట్టణ శివార్ల లోని పరిగి, దౌల్తాబాద్, నారాయణపేట మార్గాలలో ఏర్పాటు చేసే స్వాగత బోర్డులు సాధారణంగా ఉన్నాయని, వాటిని ఆకర్షణీయంగా మార్చాలని కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి సూచించారు. ఈ స్వాగత బోర్డులకు సంబంధించిన నిర్ణయం కూడా సీఎం స్థాయిలో తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కన్సల్టెన్సీ రూపొందించిన అభివృద్ధి ప్రణాళికతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరిన కొత్త ప్రతిపాదనలతో మరో ప్రణాళికను తయారుచేసి ప్రిన్సిపల్ సెక్రెటరీ కి నివేదించడం జరుగుతుందని, ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుది నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని కోస్గి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో ప్రత్యేకంగా సమీక్షిస్తూ.. కోస్గి మున్సిపాలిటీ పట్టణ ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి మిగిలిపోయిన పనులు, సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఆర్వో ప్లాంట్, రోగుల బంధువుల విశ్రాంతి గది, మార్చురీ గది నిర్మాణంపై అధికారులతో చర్చించారు.మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి నిర్మాణ పనుల బిల్లులు రూ. 4 కోట్లను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, మరో రూ.4.7 కోట్లతో చేసిన నిర్మాణ పనుల నిధులు మంజూరు విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వీటితో పాటు కొన్ని గ్రామాలలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా రావాల్సి ఉందని పంచాయతీ అధికారులు కలెక్టర్ కు విన్నవించారు. ఉపాధి హామీ పెండింగ్ పనులు, చెల్లింపుల అంశాల పై అధికారులతో కలెక్టర్ గంటపాటు చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఈ ఈ విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఈ ఈ హైర్యా నాయక్, ఎన్ హెచ్ (ఆర్ అండ్ బి) ఈ ఈ రమేష్, డిప్యూటీ ఈ ఈ నాగమణి, కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో జయరాములు, ఆర్ అండ్ బి ఏ ఈ విష్ణు తేజ్, పంచాయతీరాజ్ ఏ ఈ జ్ఞానేశ్వర్ రెడ్డి, ఎన్ హెచ్ ప్రాజెక్టు మేనేజర్ సోమ శేఖర్, కోస్గి సీ హెచ్ సీ సూపరింటెండెంట్ డాక్టర్ అనుదీప్, కోస్గి మున్సిపాలిటీ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, కౌన్సిలర్లు బాలేష్, ఇద్రిస్,మాస్టర్ శ్రీనివాస్, భాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన కదిలొచ్చిన కలెక్టర్..

జిల్లా పాలన అధికారి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతోంది. అందుకు నిదర్శనంగా నిలిచిన సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో చోటు చేసుకుంది. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణాభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో రెండు గంటలపాటు సమీక్ష జరుపుతుండగా అక్కడికి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన చాలా మంది ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన కొంతమంది మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకొని కాలనీ సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ మహిళల సమస్యలను సావధానంగా విన్నారు. అయినా మహిళలు సంతృప్తి చెందకపోవడంతో స్వయంగా కలెక్టర్ ఆ మహిళలతో పాటు కాలినడకన 9వ వార్డుకు వెళ్లి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. బురదమైన రహదారిలో నడుస్తూ.. స్లాబ్ లేని కాలువను దాటుతూ చిన్న గల్లీలో తిరిగారు. మహిళలు కాలనీవాసులు కోరిన సీసీ రోడ్లు, మురుగు కాలువలను నిర్మించాలని ప్రజారోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆయా పనులకు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయని మున్సిపల్ అధికారులు తెలపడంతో స్పందించిన కలెక్టర్ నెల రోజుల్లోపు పనులు ప్రారంభించి పూర్తిచేయాలని కాలనీవాసుల ముందే అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అరుగు బయట, ఇళ్లపై ఎక్కి చూస్తున్న మరికొందరు మహిళలు ఎన్నో సార్లు మున్సిపాలిటీకి వెళ్లి కాలనీ సమస్యలను చూడాలని అధికారులను కోరినా ఒక్కరూ రాలేదని, కానీ మా కాలనీ సమస్యలను చూసేందుకు కాలినడకన వచ్చి, నెల రోజుల్లో సమస్యలు తీరాలని చెప్పిందా కలెక్టరమ్మా.. అంటూ ఆనందం వ్యక్తం చేశారు.







పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

రాబోవు గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా శాంతి యుత వాతావరణంలో తమ తమ పండుగలను జరుపుకునేల మతవిద్వేషాలు రెచ్చగొట్టకుండా మతసామరస్యాన్ని ప్రతికగా జిల్లా ప్రజలు నిలవాలంటు ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నారాయణపేట జిల్లాలోని ముస్లిం మిలాద్ ఉన్ నబి కమిటీ మత పెద్దలతో ఎస్పీ శాంతి సమావేశం నిర్వహించారు. ఎస్పీ మిలద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహ ప్రతిమలు స్థాపన జరుగుతుందని, 17వ తేదీన గణేష్ నిమజ్జనం నిర్వహిస్తారని,16వ తేదీన ముస్లింల యొక్క మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున భద్రతా మరియు బందోబస్తు పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముస్లిం మత పెద్దలు 16వ తేదీన నిర్వహించవలసిన మిలాద్ ఉన్ నబీ ర్యాలీని 19వ తేదీన నిర్వహించవలసిందిగా ఎస్పీ మత పెద్దలను కోరారు. అందుకు వారు ఈ రెండు రోజుల్లో చంద్రవంక (నెలవంక) చూసి అనంతరం నారాయణపేట ముస్లిం కమిటీ సభ్యులతో చర్చించి అందులో అందరి సలహాలు, సూచనలు స్వీకరించి రెండు రోజుల్లో తెలియ జేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.16వ తేదీన ర్యాలీ నిర్వహించడానికి గణేష్ నిమజ్జనం కూడా నిర్వహి స్తున్నందున ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాపన మేరకు.. 19వ తేదీన హైదరాబాదులో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహిస్తున్నారని, ఇక్కడ కూడా అదేవిధంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీని 19వ తేదీన నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగలకు పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవసరమైన చోట పికెట్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతా కుల,మతాలకు అతీతంగా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకొవాలని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే సంబంధిత పోలీసులకు తెలియ జేయాలని లేదా స్వయంగా తనకు తెలియ జేయాలని, వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ర్యాలీ సమయంలో యువత సంయమనం పాటించాలని, అందుకు కమిటీ పెద్దలు ముందుండి చూసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో విఘాతం కలిగిస్తే సహించేది లేదని చట్ట ప్రకారం అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, చంద్రశేఖర్, దస్రు నాయక్, రాజేందర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు నవాజ్ ముస, అబ్దుస్ సలీం న్యాయవాది, అమీరోద్దిన్ న్యాయవాది, తఖీ చాంద్ కౌన్సిలర్, దస్తగిరి చాంద్, మహమ్మద్ ఖురేషి, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



ప్రధాపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ - ధన్వాడ

ధన్వాడ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాయ్స్‌లో మండలంలోని ప్రధానోపాధ్యయులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగర్జున్ రెడ్డి, సీఎంఓ రాజేందర్ కుమార్, అంజలి దేవి ఎంఈఓ, గాయత్రి ధన్వాడ మండల ఎంఎన్ఓ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యయులు శంకరయ్య , నరసింహ చారి, జీహెచ్ఎంలు, జ్యోతి ప్రకష్ రెడ్డి, అశోక్ కుమార్, జనార్ధన్ రెడ్డి, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాఘవేందర్ నాయుడు , సీఆర్పీఎం నారాయణ, వెంకట్రాములు, ఐఈ ఆర్పీలు మాసన్న, ,శ్యాం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - నర్వ

అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని శాసన సభ్యులు వాకిటి శ్రీహరి సూచించారు . నర్వ మండలంలోని కొత్తపల్లి, లక్కర్ దొడ్డి గ్రామాల మధ్యన ఉన్న మట్టి రోడ్డు వర్షానికి కొట్టుకుపోయినదని ఎమ్మెల్యేకు గ్రామస్తులు సమాచారం అందించారు. తక్షణమే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నర్వ మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి తెగిపోయిన రోడ్లను, కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెగిపో యిన రోడ్లను, క్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రోడ్డుకు కల్వర్టు ఉన్న దగ్గర వర్షపు నీరు పోయే విధంగా పైపులను వేసి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

ఫ్యాన్ల వితరణ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బోయ రవికుమార్, ఇతర కాంగ్రెస్ బృందం సమిష్టిగా సేవా గుణాన్ని చాటుకున్నారు. వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి పేరిట ఎమ్మెల్యే చేతుల మీదుగా బీసీ బాలుర గురుకులానికి 20 సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. గత నెల ఆగస్ట్ 14వ తేదీన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బీసీ గురుకులంలో నిద్ర చేయగా.. విద్యార్థులు ఫ్యాన్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫ్యాన్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరూ కలిసి... బీసీ గురుకుల విద్యార్థులకు ఫ్యాన్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. మక్తల్ నియోజకవర్గ వ్యా ప్తంగా ఉన్న అన్ని గురుకులాలు, ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధికి పార్టీలకతీతంగా ఉన్నత స్థాయి లోని వారు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, గ ణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, బో య వెంకటేష్, కట్టా వెంకటేష్, సాయి ఫైనాన్స్ శీను ,నూరుద్దీన్, హుసాముద్దీన్, సాదిక్, ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, గుంథలి రవి, బోయ నర్సింహ, మెకానిక్ రాము , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | సెప్టెంబర్ 04, 2024 | www.navatelangana.com

కేంద్ర ప్రభుత్వ పథకాలను .. సద్వినియోగం చేసుకోవాలి

• మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



నవతెలంగాణ - మల్దకల్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. గద్వాల పట్టణంలోని ఎస్వీఎం డిగ్రీ కళాశాల సమీపంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి మంగళవారం శిక్షణ కేంద్రాన్ని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని. ఈ పథకం కింద ప్రయోజనాలను పొందేందుకు రుణ గ్రహీతలకు డిజిటల్ ఐడీ పీఎం విశ్వకర్మ డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.. ఈ శిక్షణ కాలంలో రుణ గ్రహీతలకు టైలరింగ్ పథకంకు సంబంధించిన రూ.15,000 వరకు టూల్ కిట్ ప్రోత్సాహకం అందిస్తుందని అన్నారు.. వృత్తి శిక్షణ కేంద్రంలో 7 రోజుల ప్రాథమిక శిక్షణ పూర్తయిన తర్వాత రోజుకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 18 రకాల చేతివృత్తులు కార్పెంటర్, కమ్మరి, గోల్డ్ స్మిత్, కుమ్మరి, మేస్త్రీలు, చాప ,చీపుర్లు, మొదలగు పనిచేసే వారికి ఈ పథకం వర్తింపచేస్తుందనిమధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సాంప్రదాయ హస్త కళలను కాపాడటం, చేతివృత్తుల వారికి వారి నైపుణ్యాలకు తోడ్పాటు అందించడం ద్వారా భారతదేశం వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని కాపాడటంలో, ప్రోత్సహించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ నిబద్ధత భవిష్యత్ తరాలకు పాత- పద్ధతులను ప్రసారం చేయడానికి నిర్ధారిస్తుందన్నారు. ఈ సంప్రదాయాలు కొనసాగడానికి అభివృద్ధి చెందడానికి అనుమతిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దాసు, బీజేపీ సీనియర్ నాయకులు రజక నరసింహ, కిష్టన్న, డబ్బిలేటి నరసింహ, చిత్తారి కిరణ్ హాజరయ్యారు..

అక్షరాస్యతతోనే అభివృద్ధి

• తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు



నవతెలంగాణ - మల్దకల్

అక్షరాస్యత ఉంటేనే అభివృద్ధి సాధ్యం అని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివరించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కళాకారులు ప్రజలను ఆలోచింపజేసే కళాకారుల పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అక్షరాస్యత ఉంటేనే అభివృద్ధి సాధ్యం, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం, బాల్య వివాహాలు విడనాడాలి.. చదువు బాట పట్టాలి అంటూ కళాకారులు గ్రామ గ్రామాల పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తు ఆలోచింప చేస్తున్నారు. కలెక్టర్ బీ. ఎం సంతోష్ ఆదేశాలతో డీపీ ఆర్ఓ రఫీయొద్దీన్ ఆధ్వర్యంలో మల్దకల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటలతో ఆకట్టుకున్నారు. ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి , తహసీల్దార్ జు బేర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రసాద్, కేశవులు, రాహులు, హజ్రత్, స్వామి, భూపతి, రమాదేవి పాల్గొన్నారు .

రైతులకు అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా.. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ఉదయం 10 గంటల నుంచి 12:00 గంటల వరకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్(దృశ్యశ్రవణ) విధానం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుంచి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరి డ్రమ్ సీడర్ పై ప్రగతిశీల రైతు అనుభవాలను వార్దెల్లి అన్నరావు, వరి, ప్రతి తెగుళ్ల, కీటకాల నివారణ చర్యలపై సింటిస్ట్ గోపాల వర్మ, కిరణ్ బాబు వివరించారు. అదేవిధంగా రుణమాఫీకి సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణకి మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ అధికారులు సర్వే చేస్తున్నారన్నారు. గ్రామాల వారీగా కుటుంబ సభ్యుల వివరాలను నిర్ధారించి వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 550 గాను 280 రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. రెండు లక్షల రూపాయలు వరకు లోన్ ఉండి కుటుంబ సభ్యుల వివరాలు ఖచ్చితంగా నిర్ధారించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు వీక్షించారు.

దళితుడిపై దాడి.. కేసు నమోదు



నవతెలంగాణ - గట్టు

దళితుడిపై అగ్రకులానికి చెందిన వ్యక్తి దాడి చేసిన ఘటన మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. గట్టు ఎస్సై కేటీ మల్లేష్ , బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఎస్ మార్క్‌పై అదే గ్రామానికి చెందిన ధర్మారెడ్డి దాడిచేశారని తెలిపారు. సోమవారం ధర్మారెడ్డి తమ ఇంటి ముందుకు వచ్చి తనకు ఇవ్వవలసిన రూ. 20వేలు అసలు దానికి వడ్డీ అడిగాడు.. ఏడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రూ. 6000 చొప్పున వడ్డీ కట్టినట్లు తెలిపారు. ఈ సంవత్సరం తనకు ఇబ్బందిగా ఉన్నది 15 రోజుల సమయం ఇవ్వాలని ధర్మారెడ్డిని కోరగా కనికరించకుండా మాదిగ లంజకొడుకా అని కులం పేరుతో దూషిస్తూ అంగి పట్టి నన్ను లాగి గ్రామస్తులు అందరూ చూస్తుండగా తన చెంపపై తీవ్రంగా కొట్టి దాడి చేసినట్లు తెలిపారు. పైసలు కట్టకపోతే నీ కుటుంబం మొత్తాన్ని పెట్రోల్ పోసి తగలబెడతానని బెదిరింపులకు గురిచేసినట్లు తెలిపారు. బయట ఎక్కడ దొరికినా చంపుతానని బెదిరించినట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తి నుంచి తనకు ప్రాణాన్ని ఉన్నదని, ఇట్టి గొడవ జరిగేటప్పుడు దానియేలు, తిమోతి తన భార్య సుజాత గ్రామస్తులు చూసి వచ్చి విడిపించినట్లు స్థానికులు తెలిపారు. మేము భయపడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయలేదని, మంగళవారం మార్క్ తండ్రి మల్లకల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - మల్దకల్

ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నియన్స్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ కార్మికులు మంగళవారం తహసీల్దార్ ఎండీ జుబేర్ మొనద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికుల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ టీపీఈటీఎఫ్ రాష్ట్ర కమిటీ , జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆదేశాల మేరకు.. మల్దకల్ మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అధ్యక్షులు ఖాజా, ప్రధాన కార్యదర్శి హెచ్. సోమన్న ఆధ్వర్యంలో మల్దకల్ మండల తహసీల్దార్ ఎండీ జుబేర్ మొనద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రీషన్ లేబర్ కార్డు తీసుకొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ హెచ్. గోపాల్, ఎస్ .తిమ్మప్ప, ఎం .శేఖర్ , రవికుమార్, నరసింహ, దానియేల్ , మనోహర్, తిరుమల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

– కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల్ జిల్లా 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉతిర్ణతను సాధించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో వివిధ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానాచార్యులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ) ప్రిన్సిపాళ్లు, మండల పరిపాలనా కార్యదర్శి కార్యాలయం (ఎంపీటీబీసీడబ్ల్యూఆర్‌సీ) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో స్వీయ సమీక్ష జరిపి, విద్యారంగంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి ముఖ్యమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని అన్నారు. గతంలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో రెండో చివరగా నిలిచిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉపాధ్యాయుల, విద్యా సంస్థల, మరియు సంబంధిత అధికారుల ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ తప్పని సరిగా ధరించాలని, యూనిఫామ్ ద్వారా విద్యార్థులలో సమానత్వం, క్రమశిక్షణ పెంపొందించవచ్చని, ఎవరైనా యూనిఫామ్ లేకుండా స్కూల్‌కు వస్తే , సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులలో శ్రద్ధ, నేర్చుకునే తపన, పాఠాలు అర్థమయ్యే విధంగా, సృజనాత్మకతను పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ బోధన చేయాలన్నారు. విద్యా వాలంటీర్‌లను త్వరలోనే నియమించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల హాజరును పెంచడంలో, ప్రతి స్కూల్ అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, విద్యార్థులు స్కూల్‌కు రెగ్యులర్‌గా రావడం ద్వారా వారి చదువులో ముందడుగు వేయగలుగుతారని అన్నారు. హాజరు శాతం పెంచడానికి, అవసరమైన ప్రయత్నాలు చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రధానోపాధ్యాయుడు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయానికి తరగతులకు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయాన్ని అనుసరించి తరగతులు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను పెంపొందించేందుకు, తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాజరును, పాస్ శాతం, యూనిఫామ్ పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించాలన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో మండల విద్యాధికారి ఇతర పాఠశాలల నుంచి అవసరమైన ఉపాధ్యాయులను అజస్ట్ చేసి, సమయానికి తరగతుల నిర్వహణను సక్రమంగా చేయాలన్నారు.అక్టోబర్ లో జరిగే విద్యార్థుల సమ్మటివ్ ఎగ్జామ్స్ మార్కుల ఆధారంగా రివ్యూ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను పటిష్టంగా అమలు చేసి, విద్యార్థుల ఫిజికల్ అటెండన్స్‌ను సమానంగా ఉంచాలన్నారు. హాస్టల్ విద్యార్థులపై విద్యా సాధన కోసం క్రమశిక్షణ, ఆరోగ్యం, మరియు సమయపాలనపై పూర్తిగా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సబ్జెక్టు వారీగా విద్యార్థుల ఫలితాలను పరిశీలించి, విద్యార్థులపై క్రమ పద్ధతిగా నిఘా పెట్టి, ఫలితాలను మెరుగు పర్చేందుకు, సబ్జెక్టు వారీగా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి మండలంలో విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు పెంచడం, డ్రాప్-అవుట్లు నివారించడం, మంచి అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధ్యాయులు అందరూ రోల్ మోడల్‌గా ఉండాలని అన్నారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండి వారి జీవితాలను ప్రభావితం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పీ సీ. ఈ. ఓ కాంతమ్మ, ఈ.డీ ఎస్.సీ రమేష్ బాబు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, జిల్లా బీ.సీ వెల్ఫేర్ అధికారి సరోజమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ భాష, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప ఆదేశాల మేరకు.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా లోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్స్ సెంటర్స్ లను, ల్యాబ్‌లను సందర్శించి ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వాహకులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు చేశారు. ప్రైవేటు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ కిట్ మెథడ్ టెస్ట్ ద్వారా టెస్ట్ చేసి మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, వ్యాధులను పాజిటివ్‌గా డిక్లేర్ చేయరాదని , అదేవిధంగా కిట్ మెథడ్ టెస్ట్ ద్వారా పాజిటివ్ వచ్చిన కేసులను టీ డీ హబ్‌కు పంపించాలని, టీ డీ హబ్‌లో డెంగ్యూ కేసుకు ఎలిసా టెస్ట్ చేసి, మలేరియా కేసుకు స్లైడ్ మెథడు ద్వారా, చికున్ గున్యా కేసుకు ఆర్టీపీసీఆర్ టెస్ట్ చేసి ఈ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన కేసులను మాత్రమే పాజిటివ్ కేసులు అని గుర్తించి వారికి మాత్రమే క్వాలిఫైడ్ డాక్టర్లు చికిత్సలు అందించాలన్నారు. ప్రతి ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్లలో ఖచ్చితంగా టెస్టుల పేర్లు, ప్రైస్ లిస్ట్ డిస్ప్లే చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ప్రైవేటు హెల్త్ ఫెసిలిటీ లో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బయో మెడికల్, సర్టిఫికెట్ ,పొల్యూషన్ సర్టిఫికెట్ డిస్ప్లే చేయాలని, ఫైర్ సేఫ్టీకి సంబంధించిన సిలిండర్ ల్యాబ్ లో గోడకు ఫిక్స్ చేయాలన్నారు. ప్రతిరోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రిల్లో , నర్సింగ్ హోమ్స్, క్లినిక్స్, పాలి క్లినిక్స్, ల్యాబ్స్, డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు ప్రతిరోజు "సీజనల్ వ్యాధులకు" సంబంధించిన మలేరియా, డెంగ్యూ , చికున్ గున్యా, అక్యూట్ డయేరియా డిసీజెస్ కేసుల వివరాలను ప్రతిరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం కి అనెగ్జర్ -1 ఫామ్ ద్వారా పంపించాలని ఆదేశించారు. ప్రతి ప్రైవేటు హెల్త్ ఫెసిలిటీ నిర్వహించే నిర్వాహకులు అందరూ (SOP (Standard Operating Procedure) ప్రకారం రికార్డులను నిర్వహించాలని, లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 రూల్స్ 2011 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీస్ సందర్శనలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. కే. నవీన్ కుమార్ రెడ్డి , కె. మధు సూదన్ రెడ్డి, (ఇన్చార్జి. డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్),నరసయ్య (హెల్త్ అసిస్టెంట్) పాల్గొన్నారు..

నీటి ముంపు గ్రామాన్ని కాపాడాలని చిన్నోనిపల్లి గ్రామస్తుల మొర



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/గట్టు

భారీ వర్షాల వల్ల చిన్నోనిపల్లి రిజర్వాయర్లోకి వరద రావడం వల్ల గ్రామం మునిగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు కలెక్టర్‌కు తమ ఆవేదన వ్యక్తం చేశారు.గట్టు మండలంలోని చిన్నోనిపల్లి గ్రామము నెట్టెంపాడు ప్రాజెక్టులోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ నీటి ముంపునకు గురౌతున్నదని కలెక్టర్ స్పందించి కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామం నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ఆ గ్రామం నీటి ముంపునకు గురైనదని, నీటిని బయటకు పంపే విధంగా గత 15 రోజుల నుంచి అధికారులు కాలువ ద్వారా నీటిని బయటకు పంపే విధంగా కాలువలు తీసినప్పటికీ వాటి ద్వారా నీళ్లు బయటకు వెళ్లే పరిస్థితి లేదని, మా చిన్నూనిపల్లి గ్రామంనీటి ముంపునకు గురి కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. 2005లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తికాలేదని, అప్పటి ధరను ఇప్పుడు 2024 సంవత్సరంలో ఇస్తున్నారన్నారు. ఈ ధరకు అప్పటి ధరకు చాలా వ్యత్యాసం ఉన్నదని, గతంలో అప్పుడే ఇచ్చివుంటే మేము ఇల్లు కట్టించుకుని స్థిరపడే వాళ్ళం.. ఇప్పుడున్న రేట్లు అధికంగా ఉండడంతో అన్ని రకాల వస్తువులు మెటీరియల్ ధరలు విపరీతంగా పెరిగాయని, ఇప్పుడున్న జీవో ప్రకారంగా తమకు పునరావాస ప్యాకేజీ తో పాటు వట్టెం ప్రాజెక్టులోని ఇచ్చిన జీవో తమకు వర్తింపజేయాలని ఆర్ అండ్ ఆర్ సెంటర్లో వసతులు అన్ని కల్పించి ఇచ్చే విధంగా సిట్టింగ్ చార్జెస్ ఏవైతే ఉన్నాయో ఇంకా 60 మంది సీ ఫామ్ తీసుకోలేని వారితో పాటు సిఫార్మ్ తీసుకున్న వాళ్లలో కూడా కనీసం 80 దాకా ఉన్నారని, వీరందరిని ఆదుకోవాలని ఆ తరువాత రిజర్వాయర్ గండిని పూడ్చి ప్రాజెక్టు పనులు చేయాలని కోరారు. ఇప్పుడున్న యువకులకు 18 సంవత్సరాల నిండిన వారందరికీ ప్లాటు మంజూరు చేయాలని కోరారు. కొంతమంది రైతులకు భూ పరిహారం పూర్తిస్థాయిలో అందలేదని, అట్టివారికి కొత్త జీవో ప్రకారంగా సత్వరమే చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

ఎడతెరపీ లేకుండా కురుస్తున్న వర్షం

• తెగుళ్ల బారిన పంటలు
• ఆందోళనలో అన్నదాతలు
• నష్టపరిహారం చెల్లించాలని రైతుల వేడుకోలు



నవతెలంగాణ - గట్టు

ఏకదాటిగా వర్షాలు తీవ్రంగా కురుస్తుడంటంతో మండలంలోని వివిధ గ్రామాల్లో సాగు చేసిన పత్తి, వేరుశెనగ, మిరప తదితర పంటలు మునిగిపోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురియడం, గత నాలుగు రోజుల నుంచి ఎడతెరపీ లేకుండా ప్రతిరోజు వర్షం కురుస్తోంది. దీంతో పంటలు చేతికొచ్చే సమయానికి పత్తి పంట ఎకరాకు దాదాపు రూ. లక్ష నుంచి రూ. లక్షన్నర దాకా ఖర్చు చేసినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పుడిప్పుడే పత్తి చెట్టుకు ఒక్క చెట్టుకు 70 నుంచి 100 కాయలు దాకా కాస్తోందని, ఇలాగే వర్షాలు కురిస్తే కాయలు మురిగిపోయే ప్రమాదం ఉందని పంట నేడు రేపు పెరకవలసిన వేరుశనగకు ఇలానే వర్షం కురిస్తే మొలకెత్తే ప్రమాదం ఉందని వాపోతున్నారు. మిరప పంట కూడా చెట్లు మురిగిపోతాయని రైతులు అంటున్నారు. ఇలాగే ఇంకో రెండ్రోజులు వర్షాలు పడితే పంటలు చేతికందక భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు అంటున్నారు. ఏదిఏమైనా ఈ సారీ భారీ వర్షాలు కురియడంతో చెరువులు, కుంటలు అలుగు పారుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పంట నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

జూరాలలో 27 గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ - ధరూర్

అల్పపీడనం కారణంగా జోగులంబ గద్వాల జిల్లాలోని గత వారం రోజుల నుంచి ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న తరుణంలో జూరాల ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎగువ ప్రాంతం నుంచి ఆల్మట్టి నారాయణపూర్ డ్యాంల నుంచి భారీ ఎత్తున వరద నీరు రావడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 2. 18 వేల 800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 1045 అడుగులు ఉండగా వాటర్ లెవెల్ 317.516 నీటి నిల్వ ఉండగా అదే తరుణంలో 9.657 టీఎంసీల వాటర్ ఉండగా ప్రస్తుతానికి జూరాలలో 27 గేట్ల ఎత్తడంతో జూరాల వాటర్ లెవెల్ 8.805 టీఎంసీల వాటర్ నిల్వ ఉంచుకొని 27 గేట ద్వారా 1 లక్ష84.204 వేలు శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని పవరాజు నుంచి ఆరు యూనిట్ల ద్వారా 24407 తూసకల నీటిని దిగువ ప్రాంతానికి నీరు జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు నుంచి రిజర్వాయర్లకు లెఫ్ట్ కెనాలకు 290 కెనాల్‌కు 185 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.



గ్రామస్తులకు వైద్య పరీక్షలు ..

నవతెలంగాణ - గట్టు

భవిత భరత్ అనే ఎల్టిఐ మినిట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పెంచికలపాడు తుమ్మల చెరువు గ్రామస్తులకు స్థానిక గామపంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ మురళీదార్ హెల్త్ చెకప్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికీ మందులు ఉచితంగా అందజేశారు. అదేవిధంగా ప్రజలకు బీపీ, షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో (ఫార్మసిస్ట్) జిలాని, (స్టాఫ్ నర్సు)రాగిణి, హాలింపాషా, ఆశా కార్యకర్త పద్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల సెక్టర్లోని బల్గెర గ్రామంలో 1,2,3,4 సెక్టర్లో "పోషణ మాహ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ వాసంతి మాట్లాడుతూ పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని గ్రామంలోని కిశోర బాలికలకు సూచించారు. ఆహారపు అలవాట్లపై కిషోర బాలిక లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, లక్ష్మి, శోభ, అలివేలమ్మ, కవిత, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని మార్లబీడు గ్రామానికి చెందిన డబ్బా నర్సింహులు హనుమాన్ కిరణం జనరల్ స్టోర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం హనుమాన్ కిరణం జనరల్ స్టోర్ ను షాపును సందర్శించి షాప్ యజమాని డబ్బా నరసింహులను పరామర్శించారు. షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగినది అని తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని చెప్పారు. అదే విధంగా తన వంతు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డీ.ఆర్ విజయ్, శ్రీరాములు, ఆనంద్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న చిన్నంపల్లి గ్రామస్తులు



నవతెలంగాణ - గట్టు

గత వారం రోజుల నుంచి బారి నుంచి అతి భారీ వర్షాలు కురియడంతో చిన్నోనిపల్లి రిజర్వాయర్ డ్యాంలోకి నీరు పెరు గుతోంది. దీంతో చిన్నోనిపల్లి గ్రామంలో నుంచి నీటిని బయటకు వెళ్లే విధంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడి ప్రజల పక్షాన ఉంటూ వారి ఆదేశాల మేరకు.. గత వారం రోజుల నుంచి గట్టు మాజీ ఎంపీపీ విజయ కుమార్ కాలువ పనులను పరిశీలించడం, పనులను త్వరితగతిన చేపట్టాలని కాలువ దగ్గర బ్లాస్టింగ్ చేయించారు. దీంతో పాటు గట్టు తహసీల్దార్ ఇరిగేషన్ ఈ ఈ రాయిముద్దీన్ ఏ ఈ ఉపేం దర్ కాంటాక్ట్ సునీల్ తీవ్రంగా శ్రమంచి ఎట్టకేలకు సమాంతర కాలువ ద్వారా నీళ్ల బయటకు విడుదల చేశారు. దీంతో చిన్నోనిపల్లి గ్రామస్తులుఊపిరి పీల్చుకొని ఏఈ ఉపేంద్రకి కాంట్రాక్టర్ సునీల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ ఉమా దేవేందర్ గ్రామ పెద్దలు శ్రీనివాసులు ఈ జయరాం గౌడ్ , బసన్గౌడ్, పరమేశు , ఈరన్న , నాగన్న , గురన్న తదితరులు పాల్గొన్నారు.